క్లుప్తంగా

పోలమ్మకు ఇత్తడి గరగ సమర్పణ



అమ్మవారికి ఇత్తడి గరగ సమర్పిస్తున్న సాయికుమార్ దంపతులు

మామిడికుదురు: కొమరాడ గ్రామదేవత శ్రీపోల్తా మ్మకు అదే గ్రామానికి చెందిన కొడమంచిలి సాయికుమార్, దుర్గాదేవి దంపతులు శనివారం ఇత్తడి గరగ సమర్పించారు. రెండు కిలోల గర గను ఆలయ అర్చకుడు వి.శ్రీనుకు అందజే శారు. గరగకు ప్రత్యేక పూజలు చేశారు. పోత్తమ్మ వారి జాతర మహోత్సవాలను పురస్కరిం చుకుని ఇత్తడి గరగను సమర్పించామని సాయి కుమార్ చెప్పారు. కార్యక్రమంలో కటికిరెడ్డి వర బాబు, కోట వరమేష్, చిట్టి సత్యనారాయణ, ఎం వీవీ సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

హజరత్ అబ్బాస్ జయంతి

మామిడికుదురు: ముస్లింల ఆరాధ్య దైవం హజ రత్ అబ్బాస్ జయంతిని శనివారం ఆనందో త్సాహాలతో నిర్వహించారు. దీనిలో భాగంగా స్థానిక హజరత్ అబ్బాస్ పంజాలో మిలాద్ జరి గింది. రిజ్వాన్ హుస్సేన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మత ప్రబోధకుడు రజా హైదర్, షబ్బర్ అలీ జైదీ, సయ్యద్ సాకిబ్‌తో పాటు పలువురు ఉర్దూ కవులు తమ కవిత్వాల ద్వారా హజరత్ అబ్బాస్ వీరత్వాన్ని భక్తులకు వివరించారు. హజరత్ ఇమామ్ హుస్సేన్ సేనా ధిపతిగా కర్బలా యుద్ధభూమిలో హజరత్ అబ్బాస్ ఎంతో పరాక్రమం చూపించారని కొని యాడారు. నగరంలో కూడా హజరత్ అబ్బాస్ జయంతి జరిగింది. ఆయా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



రామేశ్వరంలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే రాపాక

సఖినేటిపల్లి: మండలంలోని రామేశ్వరం కాలనీ అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ ఆవరణలో శనివారం స్థానిక యూత్ ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి భారత రత్న డాక్టర్ అంబేడ్కర్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే రాపాక వరప్రసాద రావు ప్రారంభించారు. క్రీజ్‌లో క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్రీడలతో వివిధ ప్రాంతాల క్రీడాకారుల మధ్య స్నేహం మరింత పెంపొం దింప చేస్తుందన్నారు. జెడ్పీటీసీ దొండపాటి అన్నపూర్ణ, ఎంపీపీ వీరా మల్లిబాబు, నెడ్‌క్యాప్ డైరెక్టర్ పాటి శివకుమార్, సర్పంచ్ కబ్బా ఉమామహేశ్వరరావు, ఎంపీటీసీ నల్లి రత్నకు మార్, పార్టీ మండల అధ్యక్షుడు కుసుమ చం ద్రశేఖర్, స్థానికులు అల్లూరు మధురాజు, బళ్ల లక్ష్మణ్, ఎస్ఎస్ఎన్ రాజు, రాపాక సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రైవింగ్‌లో అప్రమత్తత ముఖ్యం

మలికిపురం: డ్రైవింగ్‌లో అప్రమత్తత ముఖ్యమని మలికిపురం ఎస్సై హరికోటి శాస్త్రి పేర్కొన్నారు. మలికిపురం ఎంఎస్ఎన్ జేఎన్ అండ్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో శనివారం విద్యార్థులకు నిర్వహించిన ప్రత్యేక సదస్సులో కౌన్సెలింగ్ ఇచ్చారు. 18 సంవత్సరాలు దాటిన వారందరూ నిబంధనల మేరకు డ్రైవింగ్ లైసెన్సు తీసుకోవాలని సూచించారు. లైసెన్సు లేకుండా వాహనం నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సైతం సూచించారు. అలాగే డ్రైవింగ్‌లో నిర్లక్ష్యం, ట్రిపుల్ రైడింగ్ చేస్తే కేసులు తప్పవన్నారు. శ్రద్ధగా చదువుకుని బంగారు భవిష్యత్తు నిర్మించుకోవాలన్నారు. అధ్యాపకులు ఎస్. ప్రభాకర్, కేవీహెచ్ విజయకుమార్ తది తరులు పాల్గొన్నారు.

నూతన కాజ్‌వే పనుల పరిశీలన



కాజ్‌వే నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాపాక

సఖినేటిపల్లి: మోరిపోడు పంచాయతీ పరిధిలో గోదావరి పాయ(బాడిదేవు)పై రూ.2 కోట్లతో నిర్మించ నున్న కాజ్‌వే పనులను శనివారం రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు పరిశీలిం చారు. గతేడాది డిసెంబరు 15న ఎంపీ చింతా అనురాధ, ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు కలసి కాజ్‌వే పనులకు శంకుస్థాపన చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మిస్తున్న గుర్రె, శిథిల స్థితికి చేరుకున్న గత కాజ్‌వే వద్ద కొత్త కాజ్‌వే నిర్మిస్తు న్నారు. కాగా నిర్మాణ పనులను వేగవంతం చేసి, త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు.

సాగుకు భరోసా.. రైతుకు ధీమా

- ఆధునిక పద్ధతులపై శిక్షణ
- ‘పొలంబడి’తో రైతులకు మెళకువలు



పొలంబడి కార్యక్రమంలో భాగంగా రైతులకు భాగస్వామ్య కార్యాచరణ వివరిస్తున్న వ్యవసాయశాఖ సిబ్బంది

అలమూరు: రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి కొనసాగిస్తోంది. రబీ, ఖరీఫ్ సీజన్‌లో అధిక దిగుబడులే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పొలంబడులు నిర్వహిస్తూ రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞా నాన్ని అందజేస్తుంది. రైతన్నలకు గ్రామ సచివాల యాల పరిధిలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేస్తూ సాగుకు సంబంధించి అనేక మెళకువలను నేర్పిస్తుంది. ఎరువులు, పురుగుమందులను రైతు ముంగిటకే తీసుకువస్తుంది. కొత్తపేట, రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గాల్లో రబీ సీజన్‌కు సం బంధించి ఇప్పటి వరకూ వ్యవసాయశాఖ 117 పొలంబడులను ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. ఈ పొలంబడిలో ఎంపికైన రైతులకు 14 వారాల పాటు శిక్షణను ఇవ్వనున్నారు. గ్రామయూనిట్‌గా ఆసక్తి కలిగిన 30 మంది రైతులను ఎంపిక చేసి వారి వద్ద నుంచి సుమారు 25 ఎకరాలు సేకరించి సాగును ప్రారంభిస్తారు. అందులో రెండు ఎకరాల భూమిని తీసుకుని 50 సెంట్ల భూమిలో రైతుల పద్ధతిలోను, మరో 50 సెంట్లలో శాస్త్రీయ పద్ధతి లోనూ సాగు చేస్తారు. మరో ఎకరంలో ప్రయోగా త్మక సాగు చేస్తారు. దీంతో పాటు ఈ-క్రాప్, వైఎస్సార్ పంటల బీమా, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకునే విధానాన్ని కూడా వ్యవసాయశాఖ అధికారులు రైతులకు వివరిస్తారు. దీర్ఘకాలిక, స్వల్పకాలిక రకాల సాగు వల్ల కలిగే ప్రయోజనాలు, ఇబ్బందులను క్రమం తప్పకుండా వివరిస్తారు. అలాగే పొలంబడి ద్వారా వచ్చే మార్పులను భాగస్వామ్య కార్యాచరణ ద్వారా వ్యవ సాయశాఖ సిబ్బంది రైతులకు వివరిస్తారు.

ప్రతివారం పొలంబడి

క్షేత్రస్థాయిలోని పంట పొలాల్లో ప్రతివారం నిర్వ హించే పొలంబడిని విజయవంతం చేసేందుకు వ్యవసాయశాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంది. అం దులో భాగంగా ఉత్సాహవంతులైన, చురుగ్గా ఉన్న ఒక రైతును టీమ్ లీడర్‌గా ఎంపిక చేస్తారు. వ్యవ సాయశాఖ సహకారంతో మిగిలిన రైతులను సమన్వయం చేసుకుంటూ పొలంబడి కార్య క్రమాన్ని నిర్వహించే బాధ్యతను ఆ టీమ్ లీడర్ తీసుకోవాలి. క్షేత్రస్థాయిలో ప్రతి వారం పొలంబ డిలో రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి సాగులో మెళకువలు, ఆధునిక పద్ధతులను వ్యవసా యశాఖ అధికారులు వివరిస్తారు. అలాగే ప్రభుత్వం అందించే వివిధ రకాల మందులను పొలంబడికి ఎంపికైన రైతులకు అందించి ఆ మేరకు సాగులో వినియోగించేలా చేస్తారు. అనం తరం ఎంపిక చేసిన పొలాల్లోని మట్టి నమూనా లను సేకరించి పరీక్షలకు పంపుతారు.

వరిసాగులో నూతన ఒరవడి

వ్యవసాయశాఖ క్రమం తప్పకుండా వారం వారం పంట పొలాల్లో నిర్వహిస్తున్న పొలంబడి రైతులకు విజ్ఞానదాయకంగా నిలుస్తూ వరిసా గులో నూతన ఒరవడికి తీసుకువస్తుంది. దుక్కు దున్నే స్థాయి నుంచి వరి కోతలు కోసే వరకూ అన్ని దశలకు సంబంధించిన విభాగాల్లో తీసుకో వలసిన జాగ్రత్తలు, మెళకువలు రైతులకు అవగ తమవుతుంది. పొలంబడిని అనుసరించడం ద్వారా మెరుగైన దిగుబడులు సాధించేందుకు అవకాశం ఏర్పడుతుంది.

ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహించే పొలంబడి కార్యక్రమం వల్ల వరిసాగులో రైతు లకు స్పష్టమైన అవగా హన ఏర్పడుతుంది. ఎరు వులు, పురుగుమందుల వినియోగం, నీటి యాజమాన్య పద్ధతులను అలవర్చుకుంటు న్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకుంటున్నారు.

– ఎస్.లక్ష్మీలావణ్య, అలమూరు

విద్యార్థి దశ ఎంతో కీలకం



ఎపిసోడ్‌లో వివిధ పాత్రల్లో విద్యార్థినులు

మలికిపురం: స్థానికంగా శనివారం జరిగిన పోరా నికి నన్నివేశాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. స్థానిక దీప్తి కళాశాలలో విద్యార్థుల వీడ్కోలు, వార్షి కోత్సవ సందర్భంగా విద్యార్థులు వివిధ సాంస్కృ తిక కార్యక్రమాలను నిర్వహించారు. వాటిలో పౌరా ణిక, జానపద సన్నివేశాలు, ఏక పాత్రాభినయా లతో ఆద్యంతం అలరించారు. మహాభారత చరి త్రలోని గాంధారి ఎపిసోడ్ విద్యార్థుల ప్రాణం పోశారు. ఈ సభకు విజయవాడ మున్సిపల్ కమిష నర్ ఎం.శ్యామల ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసం గించారు. విద్యార్థి దశ చాలా కీలకమని, జీవితాన్ని చక్కటి మార్గంలో పెట్టుకోవాలని ఆమె సూచిం చారు. విద్యార్థులకు ప్రభుత్వం కూడా నేడు ఎంతో అండగా ఉంటుందన్నారు. ఇరిగేషన్ క్వాలిటీ కం ట్రోలర్ బొప్పన నరసింహారావు, కరస్పాండెంట్ గేదెల రమేష్, డాక్టర్ జి.వరలక్ష్మి, ప్రిన్సిపాల్ ఎం శ్రీసుధ, ఆనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

కోకో ఆధారిత ఉత్పత్తులతో అధిక లాభాలు



అంబాజీపేట ఉద్యాన పరిశోధన కేంద్రంలో మాట్లాడుతున్న అధికారి శ్రీనివాసులు

అంబాజీపేట: కోకో గింజలతో తయారు చేసే ఆధారిత ఉప ఉత్పత్తులతో అధిక లాభాలు పొంద వచ్చని రంపచోడవరంలోని వందిరిమామిడి ఉద్యాన పరిశోధన కేంద్ర ఆహార శాస్త్ర సీనియర్ శాస్త్రవేత్త పీవీ వెంగయ్య అన్నారు. అంబాజీపేట డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన పరిశోధన కేంద్రంలో జీడి మామిడి మరియు కోకో అభివృద్ధి డైరెక్టరేట్ కొచ్చి కేరళ సౌజన్యంతో కేంద్రం అధిపతి డాక్టర్ బి.శ్రీని వాసులు అధ్యక్షతన కోకోలో శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. వెంగయ్య మాట్లాడుతూ కొబ్బరి తోటల్లో అంతర పంటగా కోకో సాగు అదనపు ఆదాయాన్ని ఇస్తుందని, కోకో గింజలతో తయారయ్యే విలువ ఆధారిత ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందన్నారు. పరి శోధన కేంద్ర పురుగుల విభాగ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్‌బీవీ చలపతిరావు మాట్లాడుతూ కోకోలో సమగ్ర కీటక యాజమాన్యంపై రైతులు దృష్టి సారిస్తే అధిక దిగుబడులు పొందవచ్చ న్నారు. జిల్లా ఉద్యానశాఖాధికారి నేతల మల్లికార్జు నరావు మాట్లాడుతూ ప్రస్తుతం కోకో గింజల ధర ఆశాజనకంగా ఉందని దీని వల్ల కోకో రైతులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. శాస్త్రవేత్త డాక్టర్ వి.గోవర్ధనరావు, రీసెర్చ్ అసోసియేట్ డాక్టర్ కోటేశ్వరరావు కోకోలో తెగుళ్ల యాజమా న్యం, కోకోలో సూక్ష్మపోషక లోపాల యాజ మాన్యం అనే అంశాలపై పవర్ పాయింట్ ప్రజం టేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కోకో పం టలో క్షేత్రస్థాయి అనుభవంపై కీటక విభాగ శాస్త్రవేత్త డాక్టర్ వి.అనూష కొమ్మ కత్తిరింపు, దీడీ దల నివారణ, సూక్ష్మపోషక లోపం గుర్తింపు, నివా రణ చర్యలు అంశాలపై రైతులకు అవగాహన కలి గించారు. కార్యక్రమంలో ఆర్బీకే సిబ్బంది, వీహె చ్ఏలు, వీఏఏలు, ఉద్యాన అధికారులు, రైతులు పాల్గొన్నారు.

రంగరాజు మృతి పార్టీకి తీరని లోటు



రంగరాజు పార్థివదేహం వద్ద ఎమ్మెల్యే జగ్గిరెడ్డి తదితరులు

ఆత్రేయపురం: వైఎస్సార్ సీపీ సీనియర్ నాయ కుడు, వసంతవాడ ఎత్తిపోతల పథకం చైర్మన్ సరి పెల్ల రంగరాజు అనారోగ్యంతో మృతి చెందటం పార్టీకి తీరని లోటని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. శనివారం ఆత్రేయ పురం మండలం తాడిపూడిలో రంగరాజు పార్థివదే హానికి పూలమాల వేసి నివాళులర్పించి, అంతిమ యాత్రలో పాల్గొన్నారు. రంగరాజు సేవలను ఆయన కొనియాడారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన వసంతవాడ లిఫ్ట్ ఇరిగేషన్ పనితీరును పర్యవేక్షిస్తూ, పార్టీ కార్యక్రమాలు ఎక్కడ జరిగినా ఎంతో చురుగ్గా పాల్గొనేవారని, ఆయన పార్టీ కోసం చేసి కృషి ఎనలేనిదని అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కప్పల శ్రీధర్, మండల పార్టీ కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు, మాజీ ఎంపీపీ చైర్మన్ ముదునూరి రామరాజు, జెడ్పీటీసీ బోణం సాయిబాబు, మాజీ ఎంపీపీ పీఎస్ రాజుతో పాటు పెద్ద ఎత్తున నియోజకవర్గం లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రబీలో సస్యరక్షణే కీలకం

రాజోలు: రబీ వరి సాగులో సస్యరక్షణే కీలకమని ఏరువాక కేంద్రం కో–ఆర్డినేటర్ సీహెచ్‌వీ నరసిం హారావు అన్నారు. శనివారం చెన్నపంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తల బృందం పర్యటించి రైతులకు అవగాహన కల్పించారు. వరి పంటకు ఆశిస్తున్న ఆకు ముడత, కాండం తొలుచు పురుగు, కాండం కుళ్లు తెగులు, అగ్గి తెగులు నివారణపై శాస్త్రవేత్తలు అవగా హన కల్పించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ ఎస్.బాలాజీ నాయక్, ఏడీఏ ఏవీఎస్ రాజశేఖర్, ఏడీఏ ఎస్‌జేవీ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

శనైశ్చరునికి తైలాభిషేకాలు

కొత్తపేట: మందపల్లి ఉమా మందేశ్వర క్షేత్రంలో శనివారం ప్రత్యేక పూజలు, తైలాభిషేకాలు నిర్వ హించారు. వివిధ రూపాల్లో టిక్కెట్ల ద్వారా రూ.1,13,233 ఆదాయం, అన్నప్రసాదం విరాళం రూపంలో రూ.14,300 వచ్చినట్టు ఈఓ సింగం రాధ తెలిపారు.

గృహ సారథులే గ్రామాభివృద్ధికి వారధులు



పుల్లేటికుర్రులో గృహ సారథులకు కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు

అంబాజీపేట: గృహ సారథులు, సచివాలయ కన్వీ నర్లే గ్రామాభివృద్ధికి వారధులని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. పుల్లేటికుర్రు, కె.పెదపూడి, జనుపల్లి, చిరతపూడి గ్రామాల్లోని గృహ సార థులు, కన్వీనర్లకు శిక్షణ సమావేశాన్ని జేసీఎస్ మం డల కన్వీనర్ దొమ్మేటి సత్యమోహన్ అధ్యక్షతన శని వారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గృ హ సారథులు, వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పనితీరును అవగాహన చేసుకుని సమయపాలనతో జగనన్నే మా నమ్మకం కార్యక్రమాన్ని ఇంటింటికీ వెళ్లి నిర్వ హించాలన్నారు. సీఎం జగన్ రూపొందించిన సం క్షేమ పథకాలను నిబద్ధతతో విధుల నిర్వహణ చాలని గృహ సారథులకు సూచించారు. కుల, మత పార్టీల రహితంగా సంక్షేమాన్ని అందిస్తుందని ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా తెలియజేయా లన్నారు. అనంతరం గృహ సారథుల కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వర లక్ష్మి, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పేరి శ్రీనివాస్, సర్పంచ్ కోట వెంకీరాణి, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, ఎంపీటీసీలు కుసుమ వెంకటేష్, వడలి కృష్ణమూర్తి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగ వరపు నాగరాజు, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు, బొంతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీవేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు ప్రారంభం



స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ఆత్రేయపురం: గ్రామంలో శ్రీలక్ష్మీ వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు శనివారం ఆలయ నిర్మాణ పాత పాటి రఘురాజు–రాజ్యలక్ష్మి దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఉదయం స్వామివారి ఖండ వల్లి సూర్యనారాయణాచార్యులు, ఎస్.సూర్యపురు షోత్తమ సాయి పర్యవేక్షణలో వేదపండితుల బృం దం ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు వైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం వైభవంగా ప్రారంభించారు. ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. ఉదయం సంకల్పం, విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, దీక్షాధారణ, అకల్మష హోమం, దిగ్బలహా ప్రాశన, సాయంత్రం పుట్టమన్ను తెచ్చి అగ్నిమథనం, అగ్ని ప్రతిష్టాపన, వాస్తుపూజ, వాస్తు హోమం నిర్వహించారు. స్వామి వారికి శేషవాహనంపై గ్రామోత్సవం నిర్వహిం చారు. శనివారం స్వామికి ప్రీతికరమైన రోజు కావ డంతో అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొని స్వామిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఏర్పాట్లను ఆలయ నిర్మాణ దాత పాతపాటి వెంకట సత్యనారాయణరాజు (రమణరాజు) ఆధ్వర్యంలో పాకలపాటి వెంకట సత్యనారాయణరాజు తది తరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ప్రత్యామ్నాయ మార్గాలతో సాగునీటి సరఫరా



పలివెలలో సాగునీటి సమస్యపై అధికారులతో సమీక్షిస్తున్న ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి

కొత్తపేట: ప్రస్తుత రబీ (దాళ్వా) పంటను గట్టెక్కిం చేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించడం ద్వారా ప్రతి ఎకరాకు సాగునీరు సరఫరా చేయాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి ఇరిగేషన్ అధికా రులను ఆదేశించారు. నియోజకవర్గంలో పలివెల ప్రాం తాల్లో కాలువ శివారు భూములకు సాగునీరు సమ స్యను పలువురు నాయకులు ఎమ్మెల్యే జగ్గిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్పందించారు. మండలంలోని పలివెల–గంటి రోడ్డు వద్ద ఆయకట్టు ప్రాంతంలో శని వారం సాయంత్రం ఎంపీపీ మార్గం గంగాధరరావు అధ్యక్షతన స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు సమా వేశం అయ్యారు. వారి సమక్షంలో ఎమ్మెల్యే ఇరిగేషన్ డీఈ కె.వెంకటేశ్వరరావు, ఏఈలు వి.సత్యనారా యణ, డి.సుందరసింగ్‌లతో సమీక్షించారు. పలివెల, ముక్కామల, వాడపాలెం, దిండసంల లాకుల పైన వరి ఆయకట్టు ఎంత? ఏ ఏ ప్రాంతాల ఆయకట్టుకు నీటి ఎద్దడి ఉంది? గోదావరిలో తగినంత నీరు లేదు. దున వంతుల వారీ విధానంలో ఎన్ని గంటలు నీటి సరఫరా చేస్తున్నారు? వంటి అంశాలపై అధికా రులను ఆరా తీశారు. దానిపై అధికారులు వివరణ ఇచ్చారు. ఆయా కాలువల కింద భూముల్లో వరి ఈనిక దశలో ఉందని, ఈ ప్రాంతంలో ప్రస్తుతం ఈనిక దశలో ఉందన్నారు. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని వంతును పెంచాలని ఆదేశించారు. అయితే పలివెల లాకులు వద్ద పట్టర్ వెడపాటి వలన కూడా ఉండటం లేదన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికా రుల దృష్టికి తీసుకువెళ్లి మరమ్మతులకు రూ.3.5 లక్షలు మంజూరు చేయించామన్నారు. యుద్ధప్రాతిప దికన ఆ పనులు పూర్తిచేసి, నీరు నిలిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రైన్లలో ఉన్న నీటిని సద్వినియోగం చేసుకునేలా ఆయా ప్రాంతాలను గుర్తించి క్రాస్‌బండ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశిం చారు. సమావేశంలో రాష్ట్ర పార్టీ నాయకుడు గొల్లపల్లి డేవిడ్‌రాజు, డీసీసీబీ పర్సన్ బండారు రాజా, మం డల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు నెల్లి లక్ష్మీపతి రావు, పీఏసీఎస్ పర్సన్ ముసునూరి వెంకటేశ్వర రావు, సర్పంచ్‌లు రెడ్డి వంటి, సాగి బంగార్రాజు, పీఏసీఎస్ కన్వీనర్ కుడుపూడి వెంకటేశ్వరరావు, సాధు వెంకయ్య, రైతు సంఘం నాయకులు పెదపూడి బాపిరాజు, మట్టా బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి

అలమూరు: క్షయవ్యాధి నిర్మూలనే ధ్యేయంగా క్షేత్రస్థాయిలో వైద్యారోగ్య సిబ్బంది పనిచేయాలని జిల్లా క్షయ నివారణ ప్రత్యేక అధికారి శీల అన్నారు. మండలంలోని అలమూరు, సూర్యారావుపేట, చిం తలూరు తదితర గ్రామాల్లో పర్యటించి క్షయవ్యాధి నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం ఆయా గ్రామ సచివాలయాల పరిధిలో క్షయవ్యాధిపై సర్వే నిర్వహించి అవ గాహన సదస్సులు ఏర్పాటు చేశారు. సీహెచ్ఓలు వి.సువర్ణలు, కె.శ్వేత, కె.సుమాంజలి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు అవగాహన

అలమూరు: మండలంలోని జొన్నాడలో శనివారం రాత్రి భవన నిర్మాణ కార్మికులకు అవగాహన సదస్సు జరిగింది. భారత్ సిమెం ట్ డీలర్ ఎస్.సూరిబాబు ఆధ్వర్యంలో కంపెనీ ప్రతినిధులు విచ్చేసి స్థానిక రైతు భవనంలో పరిసర ప్రాంత కార్మికులకు ఈసదస్సు నిర్వహించారు. అనంతరం మండలంలోని భవన నిర్మాణ కార్మికులకు ఉచిత బీమా పాలసీలు అందజేశారు.

రెండు రోజులు ఆధార్ క్యాంపులు

మామిడికుదురు: ఈ నెల 27, 28 తేదీల్లో మామిడికుదురు గ్రామ సచివాలయంలో ఆధార్ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేశామని ఎం పీడీఓ కె.వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు. 27వ తేదీ సోమవా రం, 28వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయం త్రం ఐదు గంటల వరకు ప్రత్యేక క్యాంపులు అందుబాటులో ఉంటాయన్నారు. ఆధార్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని ఎంపీడీఓ కోరారు.

కిక్కిరిసిన వేంకటేశ్వరుని ఆలయం

అయినవిల్లి: మండలంలోని నల్లచెరువులో కొలువైన వేంకటే శ్వరుని ఆలయం భక్తులతో కిక్కిరిసింది. స్వామికి ఆలయ ప్రధా నార్చకుడు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపారు. స్వామి ని అధిక సంఖ్యలో భక్తులు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి అన్న ప్రసాదం స్వీకరించారు.

కలశ స్థాపనతో సప్తాహం ప్రారంభం

మామిడికుదురు: పెదపట్నంలంక బొర్నాపాలెంలో కొలువుదీ రిన సీతా సమేత పట్టాభి రామాలయంలో చతుర్థ సప్తాహం శని వారం ప్రారంభమైంది. కంది లక్ష్మి నరసింహా రావు, రమాదేవి దంపతుల కలశ స్థాపనతో ఉత్సవా లకు అంకురార్పణ జరి గింది. సీతారామల వారికి పవళింపు సేవ –ప్ర త్యేక సేవ తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సప్తాహం వచ్చే నెల 4వ తేదీ వరకు జరుగుతుం దని కమిటీ పేర్కొంది.

ఇంటిపన్ను వసూలు లక్ష్యాన్ని పూర్తి చేయాలి



అలమూరులో డీపీఓ కృష్ణకుమారిని సత్కరిస్తున్న సచివాలయ సిబ్బంది

అలమూరు: మండలంలోని బకాయి ఉన్న ఇంటిప న్నులను త్వరితగతిన వసూలు చేసి పంచాయతీల ఆర్థిక పరిపుష్టికి కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వి.కృష్ణకుమారి అన్నారు. అలమూరు ఎం పీపీ కార్యాలయంలో శనివారం పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈఓపీఆర్డీ రాజకుమార్ అధ్యక్ష తన నిర్వహించిన సమావేశంలో మండల స్థాయిలో ఇంటిపన్ను వసూళ్ల లక్ష్యం రూ 1.25 కోట్లు లక్ష్యం కాగా ఇప్పటి వరకూ 78 శాతం మేర రూ.1.12 కోట్లు వసూలు అయ్యిందన్నారు. మిగిలిన రూ.31 లక్షల వసూళ్లను మార్చి ప్రథమార్థం నాటికి పూర్తి చేయాలని సూచించారు. అనంతరం డీపీఓ కృష్ణకు మారిని అధికారులు పూలమాల వేసి సత్కరిం చారు. ఏఓ ఎం.రామ్ స్వరూప్, కార్యదర్శులు కె.నంజిరెడ్డి, శ్యామ్ సుందర్, డి.సుబ్బారావు, కె.వెంకన్నబాబు, యు.రేణుక, వెంకటరెడ్డి, అయ్యన్న, ఆర్‌బీవీ సత్యనారాయణ, సీహెచ్ వీర మాత, సుప్రియ, ఎస్.వీర్రాజు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సైన్స్ ప్రదర్శన



సైన్స్‌ఫేర్‌లో రోబో పనితీరును వివరిస్తున్న విద్యార్థులు

పి.గన్నవరం: స్థానిక సాయితేజ విద్యాసంస్థల ప్రాంగణంలో శనివారం విద్యార్థుల ప్రదర్శించిన సైన్సు ప్రాజెక్టులు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు సైన్స్‌ఫేర్ దోహదపడతాయని పలువురు అన్నారు. మాట్లాడే రోబో, పీరియాడిక్ టేబుల్ తది తర ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మొత్తం 150 ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. సాయితేజ విద్యాసంస్థల చైర్మన్ అన్నాబత్తుల ఆను బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పీఈటీ నాయుడు, స్కూలు ప్రిన్సిపాల్ సుంకర వెంకటకృష్ణ, ఏఓ ఎ.సుధ, అధ్యాపక సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.10 వేల విరాళం

మామిడికుదురు: అప్పనపల్లి బాలబాలాజీ స్వామి వారి నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళం అం దింది. రాజమహేంద్రవరానికి చెందిన మల్లిడి సుబ్బలక్ష్మి తన పుట్టినరోజును పురస్కరించుకుని ఏటా జనవరి 8న అన్నదానం నిర్వహించేందుకు గాను రూ.10,001 విరాళాన్ని ఆలయ చైర్మన్‌కు అందిం చారు. ఈ మొత్తాన్ని ఆలయ ఈఓ ఎంకేటీ నాగ వరప్రసాద్, ట్రస్టు బోర్డు చైర్మన్ చిట్టూరి రామకృ ష్ణకు అందించారు. దాతకు స్వామి చిత్రపటంతో పాటు ప్రసాదాలను అందజేశారు. ట్రస్టు బోర్డు సభ్యుడు చిట్టాల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.